

# వైద్య నారాయణం

ఆరోగ్య సమాచార స్రవంతి | చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర | సంపుటి : 03 | సంచిక : 08 | మార్చి - 2016 | అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి | వెల అమూల్యం

## నారాయణలో "ఎంఐఎస్" శస్త్రచికిత్సలతో నూతన శకం

❖ తక్కువ కాలంలో 4 వేలకు పైగా "చిన్న గాటు" శస్త్రచికిత్సలు ❖ రికార్డు సాధించిన డా॥ శ్రీరామ్ సతీష్



సాధారణంగా శస్త్రచికిత్సలను పెద్దగాటు (కోత) ద్వారా నిర్వహిస్తారు. శస్త్రచికిత్స విభాగంలో ఆధు నిక పద్ధతులు, సదుపాయాలు అందుబాటులోకి రావడం వల్ల ప్రస్తుతం గాటు లేని (చిన్న కోతల) విధానం ఎంతో ప్రాచుర్యం పొందింది. ఈ విధానం ద్వారా వైద్య సదు పాయం అందించడం ప్రస్తుతం నారాయణ ఆసుపత్రిలోని జనరల్ సర్జరీ విభాగంలో అందుబాటులో ఉంది. అడిషనల్ మెడికల్ సూపరిం టెండెంట్, జనరల్ సర్జరీ విభాగాధి పతి డా॥ శ్రీరామ్‌సతీష్ ఇందులో ఎంతో అనుభవంగడించి ఎన్నో శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహి స్తున్నారు. ఎంతో ఖరీదైన ఈ విధానా లను మెట్రోపాలిటన్ నగరా ల్లో ఎక్కు వ ఖర్చుతో, అనుభవం ఉన్న డాక్టర్లు మాత్రమే చేస్తున్నారు. ప్రస్తుతం నారాయణ ఆసుపత్రిలోని జనరల్ సర్జరీ విభాగంలోని వైద్య బృందం అతి తక్కువ ఖర్చుతో ఈ సరికొత్త విధానాలను విజయవంతంగా నిర్వ హిస్తోంది. ఈ విధానం వల్ల అతి చిన్నగాటుతో తక్కువ నొప్పి, ఇన్ఫె



క్షన్ వచ్చే అవకాశం చాలా తక్కువ. తక్కువ రోజులు ఆసుపత్రిలో ఉంటే చాలు. అతి త్వరగా మొదటి రోజు నుంచే దినచర్యలు చేసుకోవచ్చు. ప్రస్తుతం నారాయణ ఆసుపత్రిలోని జనరల్ సర్జరీ విభాగాధిపతి డా॥ శ్రీరామ్‌సతీష్ ఆధ్వర్యంలో ల్యాప్రో స్కోపి సర్జరీల తోపాటు 24 గంటల కడుపునొప్పి, పిత్తాశయంలోరాళ్ళు, హెర్నియా, ఊబ కాయం, తదితర సమస్యలకు అత్యా ధునిక పరికరాల తో, అధు నాతన విధానాలతో విజ యవం తంగా శస్త్రచికిత్సలు చేస్తు న్నారు. ల్యాప్రో స్కోపి విధానంలో ఇంత వరకు నిర్వహించిన శస్త్రచికి త్సల వివ రాలు ఇవి. ల్యాప్ అపెండిసైటెక్టమి, (Lap Appen-dicectomy), ల్యాబ్ కొలెసైటెక్టమి (Lab Cholecyc tectomy), ల్యాప్రో స్కోపిక్ ఇంజి నల్ హెర్నియ రిపేర్ (Lapro scopic Inguinal Hernia repair), ల్యాప్రోస్కోపిక్ ఇన్సి షినల్ హెర్నియ రిపేర్ (Lap roscopic Incisional hernia repair), బేరియాట్రిక్ సర్జరీ (Bariatric Surgery).

**బేరియాట్రిక్ సర్జరీ** : ముఖ్యం గా ఊబకాయానికి (ఒబేసిటి) చేసే శస్త్రచికిత్స అయిన బేరియా ట్రిక్ సర్జరీ ని బెంగుళూరు, హైదరాబాద్, చెన్నై వంటి నగరాలలో మాత్రమే నిర్వహించే అత్యంత ఖరీదైన శస్త్ర చికిత్స, నారాయణ ఆసుపత్రిలోని జనరల్ సర్జరీలోని వైద్య బృందం అతి తక్కువ ఖర్చుతో సామాన్యు లకు సైతం అందుబాటులోకి తెచ్చి విజయవంతంగా నిర్వహి స్తున్నారు.

మిగతా 3వ పేజిలో....

డా॥ శ్రీరామ్‌సతీష్ గారు మణిపాల్ యూనివర్శిటీలో ఎం.ఎస్ పూర్తి చేసి అక్కడే లాప్రోస్కోపిలో లో ప్రొఫెసర్ ఎం.జె షెనాయ్ వద్ద శిక్షణ పొందారు. అక్కడే మూడు సంవత్సరాలు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఫ్రాన్స్ లోని ప్రఖ్యాతి గాంచిన స్ట్రాస్‌బర్గ్ యూనివర్శిటీలో ల్యాప్రోస్కోపీలో డిప్లొమా పూర్తి చేశారు. అడ్వాన్స్‌డ్ ల్యాప్రోస్కోపీలో తైవాన్‌లోని ఐ.ఆర్.సి.ఎ.డి. లో శిక్షణ పొందారు. దేశంలోని 20కి పైగా వైద్య విద్యా సంస్థల్లో ల్యాప్రోస్కోపీలోని అధునాతన విధానాలపై ప్రత్యేక శిక్షణ పొందారు. 2006 నుంచి నారాయణ ఆసుపత్రిలో సేవలందిస్తున్నారు. అప్పటి వరకు 24 గం॥ల కడుపునొప్పి వంటి శస్త్ర చికిత్సలకు పెద్దకోతతో జరుగుతున్న ఓపెన్ సర్జరీల విధానానికి స్వస్తి చెప్పి నెల్లూరు ప్రాంతంలో మొట్టమొదటిగా లాప్రోస్కోపి అనే సరికొత్త విధానాన్ని పరిచయం చేసి విజయంవంతం చేశారు. అలాగే మొలలతో బాధపడేవారి కోసం గన్ ఆపరేషన్ (Stappler Haemorrhoidectomy) అనే నూతన పద్ధతిని రాయలసీమ, కోస్తా జిల్లాల్లో మొట్టమొదటగా ప్రవేశపెట్టి రోగులకు ఎటువంటి నొప్పి, బాధ తెలియ కుండా నయం చేశారు. హెర్నియాతో బాధపడేవారికి Laparoscopic Inguinal Hernia పద్ధతిని రాయలసీమ, కోస్తా జిల్లాల్లో మొదటిగా ప్రవేశపెట్టారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో మొదటగా Fistula తో బాధపడే వారికోసం వీడియో అసిస్టెంట్ ఫిస్టులా చికిత్సా పద్ధతిని ప్రారంభించారు. మెట్రో పాలిటన్ నగరాలకు మాత్రమే పరిమితమై ఎంతో ఖర్చుతో కూడుకున్న బెరియాట్రిక్ సర్జరీని మన నెల్లూరు నగరంలో అతి తక్కువ ఖర్చుతో సామాన్యులకు సైతం అందు బాటులోనికి తీసుకొచ్చిన ఘనత డా॥ శ్రీరామ్‌సతీష్ కే చెందుతుంది. ప్రస్తుతం నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ గా , జనరల్ సర్జరీ విభాగాధిపతిగా సేవలందిస్తూ శస్త్రచికిత్సల లో మరో సరికొత్త విధానాన్ని (Minimally Invasive Surgery) ప్రవేశ పెట్టారు. అతి తక్కువ కాలంలో 4 వేలకు పైగా "చిన్న గాటు" (Minimally Invasive Surgery) శస్త్రచికిత్సలు చేసి రికార్డు సాధించారు.

ఎన్నో ప్రత్యేకతల వైద్య క్షేత్రం నారాయణ వైద్య కళాశాల ఆస్పత్రి. దినదినం అభివృద్ధి పథంలో సాగుతోంది. నెల్లూరు, కడప, ప్రకాశం, చిత్తూరు జిల్లాలకు కేంద్ర బిందువుగా వైద్య ప్రపంచంలో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. ఇప్పుడు శస్త్ర చికిత్సల్లో సరికొత్త విధానాలను అవలంబిస్తోంది. ఎందరో రోగులకు సౌలభ్యాన్ని చేకూరుస్తోంది. అటువంటి విధానాల్లో మినిమల్లి ఇన్‌వేసివ్ సర్జరీ (ఎంఐఎస్) విధానం ద్వారా కొత్త శకానికి తెరతీసింది.


2లో
అవయవదానం అంటే ఏమిటి?

3లో
ప్రశ్నకు సమాధానం?

4లో
వేసవిలో పిల్లలకు వచ్చే జబ్బులు- జాగ్రత్తలు

5లో
ఆస్తమాతో ఇబ్బందులు

6లో
కొత్తబలగం
డా॥ కోదండపాణి రామానుజదాసుడు
డా॥ నిరంజన్ రెడ్డి

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం





ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భముగా నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ లెక్చర్ థియేటర్‌లో పల్మనాలజీ విభాగంలోని ప్రొఫెసర్ & హెచ్‌ఓడీ డా॥ జి.పి విజ్ఞాన్ కుమార్, డా॥ కుమార్ ల ఆధ్వర్యంలో క్షయవ్యాధి దినోత్సవాన్ని జ్యోతిప్రజ్వలనతో అట్టహాసంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా 8, 9వ తరగతి విద్యార్థులకు క్షయ వ్యాధి గురించి అవగాహన కోసం వర్క్‌షాప్‌ను నిర్వహించారు, టీబీ ఎలా వ్యాప్తి చెందుతుంది, తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్యలు తదితర అంశాల గురించి వివరించారు.

ప్రముఖ ఊపిరితిత్తుల వ్యాధినిపుణులు డా॥ జి.పి. విజ్ఞాన్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ క్షయ దినోత్సవం గురించి అవగాహన కల్పించి టీబీ మందులు, వాటి ఆవశ్యకత, దుష్ఫలితాలు, MDR TB , XDR TB ల గురించి వివరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి. వీర నాగిరెడ్డి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డా॥ సుబ్బారావు, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ దేవ రామమోహన్ లు విచ్చేసి క్షయవ్యాధి, దాని నిర్మూలన, తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాల గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో డా॥ కుమార్ గారు ప్రొఫెసర్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్, క్షయవ్యాధి గురించి చక్కని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇంకా పల్మనాలజి విభాగంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥ అనిల్ కుమార్ క్షయవ్యాధి- సవాళ్ల గురించి వివరించారు, క్విజ్ కార్యక్రమాన్ని డా॥ సునీల్, డా॥ కళ్యాణిలు నిర్వహించగా వర్క్‌షాప్‌ను డా॥ పి. జ్యోతి గారు నిర్వహించారు. ఓట్ ఆఫ్ థ్యాంక్స్ ప్రొఫెసర్ & హెచ్‌ఓడీ డా॥ జి.పి విజ్ఞాన్ కుమార్ తెలిపారు.

## ప్రశ్నకు సమాధానం

మా నాన్నగారు మెదడులో రక్తస్రావం అయి చనిపోయారు. ఒకరోజు ఆయన హఠాత్తుగా కుప్పకూలిపోయారు. వెంటనే మేం దగ్గర్లోని ఆసుపత్రికి తీసుకెళ్లాం. రెండురోజులు తర్వాత ఆయన మృతిచెందారు. కానీ నాలో ఒక సందేహం మిగిలిపోయింది అకస్మాత్తుగా మెదడులో ఎందుకు రక్తస్రావం జరుగుతుంది, దీనిని ముందుగా గుర్తించలేమా ? కొండారెడ్డి, వేదాయపాళెం, నెల్లూరు



డా॥ అమిత్ అగర్వాల్
న్యూరోసర్జన్

మెదడులో అకస్మాత్తుగా రక్తస్రావం జరగడానికి అనేక పరిస్థితులు కారణం కావచ్చు. ఉదాహరణకు రక్తపోటు పెరగడం వలన రక్తనాళాలు చిట్లిపోవచ్చు, అన్యూరిజమ్స్ వల్ల (బెలూన్‌లోని బలహీన మైన ప్రాంతంలోకి గాలి చేరడం వల్ల ఉబ్బుగా మారుతుంది ఆ రక్తపు ఉబ్బగ చిట్లిపోవడాన్ని అన్యూరిజమ్స్ అంటారు), రక్త నాళాలు సంపూర్ణంగా ఏర్పడని ఆర్టిరియోవీనస్‌మాల్ ఫార్మేషన్ (ఏవీఎమ్) కారణంగా బ్లీడింగ్ కావడం వలన, ఏమైనా మందులు వాడటం తో మెదడులో అకస్మాత్తుగా రక్తస్రావం అయ్యే అవకాశాలున్నాయి. కొన్ని లక్షణాలు కనిపించినపుడు ఏ మాత్రం అలస్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మెదడులో క్లాట్ పెరిగి కీలకమైన ప్రదేశంలో అవరోధంగా మారితే దాన్ని డాక్టర్లు శస్త్రచికిత్స ద్వారా తొలగిస్తారు. ఇపుడు మెదడులో ఉన్న అత్యంత సంక్లిష్టమైన క్లాట్స్‌ను సైతం నేర్పుగా తొలగించగల మైక్రో సర్జికల్ టెక్నిక్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ శస్త్రచికిత్సల్లో అన్యూరిజమ్స్ విషయంలో అత్యంత నైపుణ్యం అవసరం. ఇక ఏవీఎమ్ విషయంలో రక్తపు గడ్డను తొలగించడంతోపాటు భవిష్యత్తుల్లో మరోమారు రక్తస్రావం కాకుండా జాగ్రత్త తీసుకుంటారు. అయితే మెదడు శస్త్రచికిత్సలో చుట్టూ పక్కల ఉండే కణాలు, రక్త నాళాలు ఏ మాత్రం దెబ్బ తినకుండా ఉండేలా అత్యంత సునిశితం గానూ, నేర్పుతోనూ ఈ శస్త్ర చికిత్సలు చేయాలి. మంచి అనుభవజ్ఞులు శస్త్ర చికిత్స నిర్వహిస్తే సమస్య మళ్లీ రాదు.

## నారాయణ ఆస్పత్రిలో గ్లకోమా వారోత్సవాలు




గ్లకోమా (నీటికాసుల) వ్యాధి వారోత్సవాలు నారాయణ వైద్యకళాశాలలో ఘనంగా జరిగాయి.కంటి వైద్య నిపుణులు డా॥శివరత్నం నీటి కాసుల వ్యాధి (గ్లకోమా)పై అవగాహన కలిగించారు. ప్రతి ఏటా ప్రపంచ వ్యాప్తంగా 24 లక్షల మంది గ్లకోమా (నీటికాసుల) వ్యాధి బారిన పడుతున్నారని, 80 లక్షల మంది గ్లకోమా వ్యాధి వల్ల అంధులయ్యారని తెలిపారు. తొలిదశలోనే గుర్తించి వ్యాధి నివారించుకోవాలని తెలిపారు. తర్వాత అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ రామ్‌మోహన్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి హాజరైన దాదాపు 200 మందికి అవగాహన కల్పించారు డా॥హర్షిత వ్యాధి నిరోధానికి ముందు జాగ్రత్తలను సూచించారు. హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డా॥ సుబ్బారావు మాట్లాడారు. ఎ.జి.ఎం భాస్కర్‌రెడ్డి, పి.ఆర్.వోల బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## నారాయణలో ఎంఐఎస్ శస్త్రచికిత్సలతో నూతన శకం

(మొదటి పేజి తరువాయి) హెర్నియా-ల్యాప్రోస్కోపిక్ హెర్నియా రిపేర్ ల్యాప్రో స్కోపిక్ హెర్నియా రిపేర్ విధానం ద్వారా Inguinal Hernia, Femoral Hernia, Incisional Hernia లకు చాలా చిన్న గాటుతో శస్త్రచికిత్స నిర్వహిస్తారు. హెర్నియాకు చేసే సాధారణ శస్త్రచికిత్స (Open Mesh Hernioplasty) తో పోల్చినపుడు ల్యాప్రోస్కోపిక్ విధానంలో రికరెన్సీ చాలా తక్కువ గా ఉంటుంది. శస్త్రచికిత్స జరిగిన మరునాటి రోజునుండే సాధారణ దినచర్యలు చేసుకోవచ్చు. ఇన్ ఫెక్షన్ సోకడం చాలా తక్కువ. ఆపరేషన్ జరిగిన రెండో రోజే హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ చేస్తారు. ఈ రకమైన శస్త్రచికిత్స Inguinal Hernia , Recurrent Inguinal Hernia లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అంతే కాకుండా Incisional Hernia రోగులకు కూడా సాధా రణ పద్ధతులలో చేసే Open mesh Hernioplasty తో పోల్చితే ల్యాప్రో స్కోపిక్ హెర్నియా రిపేర్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. నారాయణ ఆసుపత్రి జనరల్ సర్జరీ విభాగంలోని వైద్య బృందం ఇప్పటి వరకు 3వేలకు పైగా ల్యాప్రోస్కోపి సర్జరీలను విజయవంతంగా నిర్వహించింది. తద్వారా ఈ పరిసర ప్రాంతాల ప్రజల మనస్సుల్లో ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించుకుంది. ఇందుకు ఆసుపత్రిలోని అత్యాధునిక పరికరాలు, అత్యున్నత ప్రమాణాలు కలిగిన ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయి. విశేషానుభవం కలిగిన వైద్య బృందానికి తోడు సుశిక్షితులైన నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది సేవలు అందుబాటులో ఉన్నాయి. దీనివల్ల సామాన్యులు మెట్రో పాలిటన్ నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. నిజంగా ఈ ప్రాంతంలో ఇటువంటి ఆసుపత్రి ఉండడం ఈ ప్రాంత వాసుల అదృష్టం.

# వేసవిలో పిల్లలకి వచ్చే జబ్బులు - జాగ్రత్తలు





డా॥ పునీత్
పీడియాట్రీషియన్

వేసవికాలంలో విపరీతంగా ఉండే ఉష్ణోగ్రతలు, నీళ్ల కొరత వలన, కలుషిత ఆహారం , పానీయాలు సేవించడం వలన, కీటకాల వృద్ధి వల్ల కొన్ని వ్యాధులు తరచుగా వేసవికాలంలో వస్తాయి.

**[illegible] (డీహైడ్రేషన్) :** విపరీతమైన ఉష్ణోగ్రతల వల్ల పిల్లలకు విపరీతంగా చెమటపోసి ఒంట్లోంచి లవణాలు, నీరు ఎక్కువగా బయటకు పోతాయి. నీరసం, తలనొప్పి, స్థిమితం కోల్పోవడం, కండరాల నొప్పి, కడుపు నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**తీసుకోవలసిన జాగ్రత్తలు:** పిల్లల్ని చల్లటి ప్రదేశానికి తరలించాలి. చల్లబరచిన నీరు , లవణాలు కలిపిన ద్రవాలను అధికంగా తాగించాలి (పండ్ల రసాలు, కొబ్బరి నీరు...

**వడదెబ్బ (సన్‌స్ట్రోక్) :** వేసవి తీవ్రత కారణంగా శరీర ఉష్ణోగ్రత నియంత్రణ వ్యవస్థ అదుపు తప్పితే వడదెబ్బ వస్తుంది. ఇది వచ్చిన వారిలో శరీర ఉష్ణోగ్రత చాలా ఎక్కువగా ఉన్నా నియంత్రణ లేని కారణంగా చెమట పోయదు. వీరిలో తలనొప్పి, స్పృహ కోల్పోవడం, బీపీ తగ్గిపోవడం, నాడి అధికంగా కొట్టుకోవడం వంటి లక్షణాలు ఉంటాయి. వీరికి వెంటనే వైద్యుని పర్యవేక్షణలో చికిత్స అందించాలి.

**కలుషితమైన ఆహారం తీసుకోవడం వల్ల వచ్చేవి :** వేసవి కాలంలో అధికంగా ఉండే దాహం వలన నీటి కొరత వలన దొరికిన ప్రదేశంలో నీళ్లు, పండ్లరసాలు తాగడం జరుగుతుంది. వేసవికాలంలో ఎక్కువ ఉష్ణోగ్రత వలన క్రిముల వృద్ధి అధికంగా ఉంటుంది. కావున నీళ్ల విరేచనాలు, వాంతులు, టైఫాయిడ్, కామెర్లు, రక్తవిరేచనాలు వంటి వ్యాధులు అధికంగా వస్తాయి. అందువలన నీరు, ఆహారం పరిశుభ్రంగా ఉంటేనే సేవించాలి.

**మూత్ర ఇన్‌ఫెక్షన్లు :** తగినంత నీరు తాగకపోతే మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశం ఎక్కువ. అందువలన దాహం లేకపోయినా తరచుగా నీరు తాగాలి.

**చర్మ వ్యాధులు :** చెమట పొక్కులు, సెగగడ్డలు, ఫంగల్ ఇన్‌ఫెక్షన్‌లు తరచుగా వస్తాయి. వేసవిలో స్వేద రంధ్రాలు మూసుకుపోవడం వలన చెమట పొక్కులు వస్తాయి. ఇవి చాలా వరకు వైద్యం అవసరం లేకుండానే తగ్గిపోతాయి. ఎక్కువగా ఉంటే వైద్యుల సలహా తీసుకోవాలి. ఎక్కువ చెమట పట్టే ప్రాంతంలో బ్యాక్టీరియా వృద్ధివలన సెగగడ్డలు వస్తాయి. ఎక్కువ చెమట పట్టే ప్రాంతంలో ఫంగల్ ఇన్‌ఫెక్షన్‌లు వచ్చే అవకాశాలు అధికం. శుభ్రంగా రెండుపూటలా స్నానం చేయాలి, పల్చటి కాటన్ దుస్తులు ధరించాలి, చర్మాన్ని వీలైనంత వరకు పొడిగా ఉంచుకోవాలి. అవసరమైతే డస్టింగ్ పౌడర్ వినియోగించాలి.


స్వాగతం



డా॥ చుండూరు కోదండపాణి రామానుజదాసుడు
(M.S.M.Ch.)
కార్డియో వాస్కులర్ & థొరాసిక్ సర్జన్

## ప్రాణం నిలిపే గుండెకు...
## పదింతలు రక్షణ కల్పించే నిజమైన నేస్తం...

మన సింహపురీయుడు డా॥ కోదండపాణి
సుదీర్ఘ అనుభవంతో 8 వేలకు పైగా
గుండె శస్త్ర చికిత్సలు విజయవంతంగా చేసి,
హృద్రోగ బాధలను ప్రతిభావంతంగా పారద్రోలి 'చిన్నగాటు'తో
(Minimal Invasive Cardio Vasucular & Thorasic Surgeon)
గుండె శస్త్ర చికిత్స నిపుణులుగా ప్రఖ్యాతిగాంచిన
డా॥ చుండూరు కోదండపాణి రామానుజదాసుడు గారు
మా హాస్పిటల్ నందు పూర్తిస్థాయి వైద్యసేవలందించేందుకు
విచ్చేస్తున్నందుకు స్వాగతం

సు స్వా గ తం



డా॥ ఆర్.నిరంజన్ రెడ్డి M.D., D.M
ఇంటర్‌వెన్షనల్ కార్డియాలజిస్ట్

## ప్రాణానికి ప్రతిరూపం గుండె చప్పుడు...
## పదిలంగా కాపాడుకుందాం ఆ గుండెనెప్పుడూ...

గుండె వ్యాధులకు ముగింపు పలకండి మా
డా॥ నిరంజన్ రెడ్డి ప్రావీణ్యంతో
సుదీర్ఘ అనుభవంతో పాటు ఇంటర్‌వెన్షనల్ కార్డియాలజిస్ట్‌గా ప్రఖ్యాతి గాంచిన
డా॥ ఆర్. నిరంజన్ రెడ్డి గారి
వైద్యసేవలు ఇక నుండి మా హాస్పిటల్ నందు అందుబాటులో
ఉంటాయని తెలియజేస్తూ, వారికి స్వాగతం.

## నారాయణ ఆస్పత్రిలో ఉచిత ప్రోస్టేట్ పరీక్షా శిబిరం



వివరాలను తెలుపుతున్న యూరాలజిస్ట్ డా॥ సూర్యప్రకాష్, సీఈవో డా॥ విజయమోహన్‌రెడ్డి, మార్కెటింగ్ హెడ్ సత్యనారాయణ

నెల్లూరు నారాయణ హాస్పిటల్స్‌లోని సూపర్ స్పెషాలిటీ మొదటి అంతస్తులో యూరాలజీ విభాగంలో ఈ నెల 22, 23వ తేదీల్లో ఉచిత ప్రోస్టేట్ (BPH) పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మూత్రం అసంపూర్ణంగా పోయిన అనుభూతి, మూత్రధార సన్నగా లేదా ఆగి ఆగి రావడం, మూత్రం పోయుట ఆరంభించినపుడు రానట్లు లేదా ఆలస్యంగా రావడం, అర్జంటుగా మూత్ర విసర్జన చేయాలనిపించడం, ముఖ్యంగా రాత్రి సమయంలో ఎక్కువసార్లు మూత్రం రావడం, ఆగకుండా మూత్రం రావడం, తెలియకుండానే బట్టలలో మూత్ర విసర్జన జరగడం, మూత్రంలో రక్తం రావడం వంటి లక్షణాలు ఉన్నవారు పాల్గొని ప్రముఖ యూరాలజిస్ట్ డా॥ సూర్యప్రకాష్ వారి బృందం డా॥ వేణు, డా॥ శ్రీధర్, డా॥ [illegible] రెడ్డి, డా॥ శ్రీకాంత్, డా॥ శంకర్, డా॥ లలిత సాగర్, డా॥ [illegible], డా॥ రణధీర్ గార్లచే ఉచిత కన్సల్టేషన్ పొందారు. ఈ శిబిరంలో మూత్రధార పరీక్ష (Uroflowmetry), అల్ట్రాసౌండ్‌స్కానింగ్ వంటి పరీక్షలను ఉచితంగా చేశారు. ప్రోస్టేట్ గ్రంధి సమస్య ఉన్నవారికి ఉచితంగా మందులను కూడా ఇచ్చారు. ఆరోగ్యసేవ, తెల్లరేషన్‌కార్డు, ఇన్సూరెన్స్ సదుపాయం కలిగిన వారికి అడ్మిషన్ అవసరం లేదా ఆపరేషన్ అవసరమైనచో వారికి క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ సదుపాయం కూడా నారాయణ హాస్పిటల్‌లో అందుబాటులో ఉంది. ఈ కార్యక్రమంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సీఈవో డా॥ విజయమోహన్‌రెడ్డి, నారాయణ ఆసుపత్రి ఇన్‌చార్జ్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరామ్‌సతీష్, ప్రముఖ యూరాలజిస్ట్ డా॥ వి. సూర్యప్రకాష్ వారి వైద్య బృందం పాల్గొన్నారు.

## వైద్య ఆచార్య



| | |
|---|---|
| పేరు | : డా॥ వందన రఘునాథ్ |
| స్వస్థలం | : మైసూరు, కర్ణాటక. ప్రస్తుతం నెల్లూరు నగరం. |
| బీ.డీ.ఎస్ | : ప్రభుత్వ దంత వైద్య కళాశాల, బెంగుళూరు (1989). |
| ఎం.డీ.ఎస్ | : SDM కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్, ధార్వాడ, కర్ణాటక (1997) |
| ప్రత్యేకతలు | : నోటి సంబంధిత వ్యాధి నిర్ధారణ |
| అనుభవం | : 23 సంవత్సరాలు (లెక్చరర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ & హెచ్‌వోడి) |
| ప్రస్తుతం | : ప్రొఫెసర్ & హెచ్‌వోడి డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఓరల్ & మాక్సిల్లో ఫేషియల్ పేథాలజి, నారాయణ డెంటల్ కాలేజి & హాస్పిటల్ |
| ప్రాతినిధ్యం | : పలు జాతీయ, అంతర్జాతీయ సమావేశాల్లో |
| ఎగ్జామినర్ | : డా॥ ఎన్‌టిఆర్, రాజీవ్‌గాంధీ, మణిపాల్, సవిత, మీనాక్షి, ఎస్ఆర్ఎమ్, మహారాష్ట్ర, గోవా యూనిర్శిటీలలో బీడీఎస్, ఎండీఎస్ ఎగ్జామినర్. |
| ఆసక్తి | : సెలైవరీ గ్లాండ్ ట్యూమర్ పేథాలజి & సెలైవరీ మార్కర్స్ ఇన్ డయాబెటిస్ |
| సభ్యత్వం | : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఓరల్ & మాక్సిల్లో ఫేషియల్ పేథాలజి (IAOMP) జీవితకాల సభ్యులు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (IDA) జీవితకాల సభ్యులు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫోరెన్సిక్ ఓడొంటాలజి (IAFO) జీవితకాల సభ్యులు ఎక్సిక్యూటివ్ కమిటి మెంబర్ ఇన్ IAOMP (2014-16) రివ్యూవర్ ఫర్ డెంటల్ రిసెర్చ్ జర్నల్ |
| నినాదం | : "త్వరిత నోటి వ్యాధి నిర్ధారణ – మంచి చికిత్సా ఫలితానికి దారి" |

## నారాయణ వైద్యశాలలోని విభాగాలు



నారాయణ వైద్యశాలలో ఏ వ్యాధికైనా చికిత్స చేసేందుకు ఒక విభాగం ఉంది. ఇక్కడ నిపుణులైన వైద్యులు ఉన్నారు. ఆయా విభాగాల వివరాలివి.

| | |
|---|---|
| పడకలు : 1,280 | ప్రత్యేక విభాగాలు : 22 |
| ఇంటెన్సివ్ కేర్ పడకలు : 200 | ఆపరేషన్ థియేటర్లు : 23 |

బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,
ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు
దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

### స్పెషాలిటీలు

1) సాధారణ వ్యాధులు 2) శస్త్ర చికిత్సలు 3) కీళ్లు, ఎముకల చికిత్స 4) అత్యవసర చికిత్స 5) కాన్పులు మరియు గర్భకోశ వ్యాధులు 6) చిన్నపిల్లల వ్యాధులు 7) కంటి వ్యాధులు 8) శ్వాసకోశ వ్యాధులు 9) చెవి, ముక్కు గొంతు వ్యాధులు 10) చర్మ వ్యాధులు 11) మానసిక వ్యాధులు 12) దంత వ్యాధులు

### సంప్రదించవలసిన అధికారులు

డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం, (డైరెక్టర్),
డాక్టర్ ఎస్. విజయ్‌కుమార్ (కో-ఆర్డినేటర్),
డాక్టర్ విజయమోహన్‌రెడ్డి చెన్నారెడ్డి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)
డాక్టర్ శ్రీరామ్ సతీష్ (ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్)
డాక్టర్ కె.ఎస్.వి.కె. సుబ్బారావు, (హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్),
డాక్టర్ డి. రామ్మోహన్, (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్),
డాక్టర్ ఎస్. సతీష్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్),
సిహెచ్ భాస్కర్‌రెడ్డి (ఎ.జి.ఎం),

### సూపర్ స్పెషాలిటీలు

1) గుండె సంబంధిత వ్యాధులు 2) గుండె శస్త్రచికిత్సలు 3) మెదడు నరాల చికిత్సలు 4) మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు 5) కిడ్నీ వ్యాధులు, 6) మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స 7) ఎండో క్రైనాలజి 8) ఉదరకోశ వ్యాధులు 9) ఉదరకోశ శస్త్రచికిత్సలు 10) ప్లాస్టిక్ సర్జరి